www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 111 | సోమవారం | 17, ఫిబ్రవరి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## ప్రచండ భానుడి ప్రతాపం



**ఫిబ్రవరిలోనే ఏప్రిల్, మే నెలలో ఉష్ణోగ్రతలు**

**భద్రాచలం, మహబూబ్‌నగర్‌లో 37 డిగ్రీలు**

**36 డిగ్రీలు దాటిన ఆదిలాబాద్, నిజామాబాద్, రామగుండం**

హైదరాబాద్,ఫిబ్రవరి16(వార్త వేదిక సూర్య): ప్రచండ భానుడి ప్రతాపానికి రోజు రోజుకీ ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో 37 డిగ్రీలకు చేరుకుంది. మరికొన్ని చోట్ల 35 డిగ్రీలకు పైగానే నమోదవుతుంది. అయితే ఇంకా ప్రజలను హడలెత్తించే బులిటెన్‌ను వాతావరణ శాఖ ప్రకటించింది. వచ్చే వారం నుంచి చాలా ప్రాంతాల్లో 38 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు చేరుకునే అవకాశం ఉందని పేర్కొంది. పగటి ఉష్ణోగ్రతలు క్రమేణా తారాస్థాయికి చేరుకుంటుంటే రాత్రి ఉష్ణోగ్రతలు కూడా పెరుగుతూ ప్రజలను ఉక్కపోతకు గురిచేస్తున్నాయి. భద్రాచలంలో 37 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 37 డిగ్రీలు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైతే, ఆదిలాబాద్‌లో 36.3 డిగ్రీలు, నిజామాబాద్‌లో 36.1, రామగుండంలో 36 డిగ్రీలు నమోదైంది. హన్మకొండలో 35 డిగ్రీలు, హైదరాబాద్‌లో 35.4, ఖమ్మంలో 35.4, హయాత్‌నగర్, రాజేంద్రనగర్‌లో 34, మెదక్ 33.8, నల్గొండ 33.5, పటాన్‌చెరులో 32.7 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# స్థానిక పోరులో మారనున్న రిజర్వేషన్

- కొత్త రిజర్వేషన్ ఏముంటుందో అని ఆశావహుల్లో ఆసక్తి
- ప్రజలతో మమేకమయ్యేందుకు పంథాను మార్చుకుంటున్న అభ్యర్థులు

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): స్థానిక సంస్థల రిజర్వేషన్లు మారనుండటంతో ఆశావహుల్లో సమీకరణాలు మారనున్నాయి. గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్‌లకు గత ప్రభుత్వం రెండు దఫాలకు వర్తించేలా పంచాయతీరాజ్ చట్టం (2018) తీసుకొచ్చినా డిసెం బరులో నిర్వహించిన శాసనసభ సమావేశాల్లో పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లు- 2024కు ఆమోదం లభించడంతో ఒకే దఫా మాత్రమే రిజర్వేషన్లు అమలు చేయాల్సి ఉంది. అయితే డెడికేటెడ్ కమిషన్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని, త్వరలోనే ఎన్నికలకు షెడ్యూల్ వెలువడుతుందని ఆశావహులు భావించారు. కానీ వివిధ వర్గాల నుంచి వచ్చిన అభ్యర్థనలకు పరిగణలోకి తీసుకుని రెండో విడత కులగణన సర్వే నిర్వహించాలని నిర్ణయించింది.

ఈ నేపథ్యంలో ఎన్నికలు కొంత కాలం పాటు వాయిదా పడ్డాయి. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, రిజర్వేషన్లు ఇతర అంశాలకు సంబంధించి హైకోర్టులోనూ కేసు విచారణ సాగుతున్న విషయం తెలిసిందే. న్యాయస్థానానికి ఆయా విషయాలపై వివరణ ఇవ్వాల్సి ఉంటుందని, జిల్లా నుంచి గ్రామస్థాయి వరకూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించింది. కులగుణనలో రెండోవిడతలో వివరాల సేకరణ, పరిశీలన, ఆ తర్వాత కేబినెట్ భేటీలో సమగ్ర నివేదిక ఆమోదం, అనంతరం అసెంబ్లీ




సమావేశాలు ఏర్పాటు చేసి, బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు చట్టబద్ధత కల్పించేలా బిల్లు పెట్టి కేంద్రానికి, పార్లమెంట్‌కు పంపించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే.

### ఆశావహుల్లో తర్జనభర్జన

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదివరకు ఉన్న రిజర్వేషన్ ఉండకపోవచ్చు. జెడ్‌పి చైర్మన్ నుంచి సర్పంచ్ స్థానాల వరకు రిజర్వేషన్లు మారనున్నాయి. రిజర్వేషన్ల కేటాయింపుల్లో తొలుత ఎస్‌టిలకు రిజర్వు స్థానాలు కేటాయిస్తారు. ఎస్‌టి తరువాత ఆ స్థానంలో రొటేషన్ పద్ధతిలో ఎస్‌సి,అనంతరం బిసికి రిజర్వు చేస్తారు. అయితే స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల అంశం కోర్టు పరిధిలో ఉంది. న్యాయస్థానం ఇచ్చే మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల ప్రక్రియ ఉండనున్నది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ మారనుండటంతో పోటీకి ఆసక్తి ఉన్న అభ్యర్థులలో కొత్త రిజర్వేషన్ ఏముంటుందో అనే ఆసక్తి నెలకొంది. రిజర్వేషన్‌పై స్పష్టత లేకపోవడంతో ఆశావహులు తర్జనభర్జన పడుతున్నారు.

రిజర్వేషన్లు మారనుండటంతో చాలామంది ఆశావహులు ప్రజలతో మమేకమయ్యేందుకు తమ పంథాను మార్చుకుంటున్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు, ఇతర పనులతో ఆశావహులు ప్రజలకు దగ్గరవుతున్నారు. ఇంకొందరు పార్టీ పరంగా బరిలోకి దిగేందుకు కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతున్నారు.

### ఎన్నికల నిర్వహణ పనుల్లో నిమగ్నమైన పిఆర్, ఎస్ఇసి

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఎన్నికల పనుల్లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఇసి) పూర్తిస్థాయిలో నిమగ్నమైంది. జిల్లాలు, మండల స్థాయిలో పోలింగ్ కేంద్రాలను గుర్తించి దానికి సంబంధించిన జాబితాలను జిల్లా, మండల కేంద్రాల్లో ప్రచురించారు. రాష్ట్రవ్యాప్తంగా 570 జెడ్‌పిటిసి, 5,817 ఎంపిటిసి స్థానాల్లో పోలింగ్ కేంద్రాలు ఉన్నట్టు ప్రకటించారు. అలాగే ఓటర్ల జాబితాకు సంబంధించిన కసరత్తు సాగుతోంది.

ఎన్నికలు వాయిదా పడుతున్నాయనే భావనలో ఉండొద్దని, ఆయా పనులకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తూనే ఉండాలని అధికారులు, సిబ్బందికి పంచాయతీరాజ్ కమిషనర్ సృజన ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. ఆ మేరకు కలెక్టర్లతో సమావేశాలు నిర్వహించడంతో పాటు ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాలు, సిబ్బందికి శిక్షణ తదితరాలన్నీ పూర్తిచేశారు.

ఎప్పుడు ఎన్నికల షెడ్యూల్ వచ్చినా వెంటనే ఎన్నికల విధుల్లో దిగేందుకు సిద్ధంగా ఉండేలా సన్నద్ధమై ఉండాలని కమిషనర్ సృజన సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లో ఏవి ముందు నిర్వహించాల్సి వచ్చినా, అందుకు పూర్తి స్థాయిలో సన్నద్ధమై ఉండాలని సూచించారు.



## విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ అవసరం

**- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య): విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ అవసరమని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.స్థానిక ఎంవిఆర్ పాఠశాల వార్షికోత్సవం లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు పిల్లలకు ర్యాంకులు ముఖ్యం కాదని జ్ఞానం




నేర్పించాలన్నారు.స్కిల్స్ అభివృద్ధి చేసుకుంటే ఉద్యోగాలు సాధించవచ్చునన్నారు.ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా మెడిసిన్ ఐఐటి తో పాటు ఉన్నత చదువులకు పేద విద్యార్థులకు సహాయం చేస్తున్నట్లు తెలిపారు.డ్రగ్స్ సెల్ ఫోన్ లకు చిన్నారులను దూరంగా ఉంచాలని కోరారు.నల్గొండ ఔటర్ రింగ్ రోడ్డుకు మార్చి నుంచి పనులు ప్రారంభమవుతాయన్నరు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు సంసృతి కార్యక్రమాలు అలరించాయి.అనంతరం విద్యార్థిని విద్యార్థులకు మంత్రి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ విద్యాసంస్థల చైర్మన్ కొలనుపాక గీతరవికుమార్ మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి వైస్ చైర్మన్ రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

## భారత్‌కు అమెరికా భారీ షాక్

- మోడీ, ట్రంప్ సమావేశమైన కొన్ని రోజుల్లోనే ఈ పరిణామం
- భారత్‌కు అందిస్తున్న 21 మిలియన్ డాలర్ల సాయం నిలిపివేత
- మస్క్ సారథ్యంలోని డోజ్ ప్రకటన




వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్, బంగ్లాదేశ్ సహా పలు దేశాలకు భారీ షాక్ ఇచ్చారు. భారత్‌లో వోటరు శాతం పెంపుదలకు ఇప్పటి వరకు అందజేస్తున్న 21 మిలియన్ డాలర్లు (దాదాపు రూ. 182 కోట్లు) సాయాన్ని నిలిపివేశారు. ప్రపంచ బిలియనీర్ ఎలాన్ మస్క్ సారథ్యంలోని 'ప్రభుత్వ సామర్థ విభాగం' (డిఒజిఇ డోజ్) తాజాగా ఈ ప్రకటన చేసింది. ట్రంప్ క్రితం నెల డోజ్‌కు సారథిగా మస్క్‌ను ఎంపిక చేశారు. పాలన మెరుగుదల, వృథా ఖర్చుల కట్టడి బాధ్యత చేపట్టిన డోజ్ శనివారం 'ఎక్స్' పోస్ట్‌లో ఈ కోతలు ప్రకటించింది. అదే విధంగా బంగ్లాదేశ్‌ను రాజకీయంగా బలోపేతం చేసే లక్ష్యంతో అమెరికా కేటాయిస్తున్న 29 మిలియన్ డాలర్లు (దాదాపు రూ. 251 కోట్లు) సాయాన్ని కూడా డోజ్ నిలిపివేసింది. అంతర్జాతీయ సాయంలో విస్తృతంగా విధిస్తున్న కోతల్లో భాగంగానే డోజ్ ఈ నిర్ణయం తీసుకున్నది.

భారత్, బంగ్లాదేశ్‌లో ఎన్నికల ప్రక్రియ, రాజకీయ స్థిరత్వాన్ని మెరుగుపరిచే ఉద్దేశంతో అమెరికా ఇప్పటి వరకు ఈ గ్రాంట్ అందజేస్తోంది.డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోడీ సమావేశమైన కొన్ని రోజులకే అమెరికా ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. స్పేస్ ఎక్స్ సిఇఒ మస్క్ కూడా ఇటీవల తన ముగ్గురు పిల్లలతో సహా తన కుటుంబంతో కలసి మోడీతో భేటీ అయ్యారు. అంతరిక్షం, మొబిలిటీ, టెక్నాలజీ, ఇంధన శక్తి రంగాల్లో అవకాశాలపై ఉభయులూ చర్చించుకున్నారు. భారత్, యుఎస్‌లలో సుపరిపాలనకు కృషిపై వారు పత్రాలు మార్చుకున్నారు. కాగా, బడ్జెట్‌లో కోతలు లేకపోతే అమెరికా దివాలా తీస్తుందని మస్క్ ఇటీవల పలు మార్లు నొక్కి చెప్పారు. ఇప్పుడు బడ్జెట్‌లో కోత విధించడం ద్వారా భారత్, బంగ్లాదేశ్‌లకు అందజేస్తున్న సాయాన్ని నిలిపివేస్తున్నట్లు అమెరికా ప్రకటించింది. ఆమెరికా తాజా నిర్ణయంతో మరికొన్ని దేశాలకూ సాయం నిలచిపోనున్నది.

## భర్తది ఏ కులమైతే భార్యది అదే కులం

- రాహుల్ గాంధీ కుటుంబానిది మహా సంగ్రామం నుంచి వచ్చిన చరిత్ర
- కేంద్రమంత్రి బండి సంజయ్ అవగాహన పెంచుకొని మాట్లాడాలి
- సోనియా గాంధీ ఏ మతం అని అడగడం విడ్డూరంగా ఉంది
- రాహుల్ గాంధీ ఎప్పుడూ కులం గురించి మాట్లాడలేదు
- కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): రాహుల్ గాంధీ కుటుంబానిది మహా సంగ్రామం నుంచి వచ్చిన చరిత్ర అని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ, ఆయన కుటుంబం గురించి కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతున్నారని ఆయనకు అవగాహన ఉండి మాట్లాడారో లేకుండా మాట్లాడారో తెలియడం లేదని జగ్గారెడ్డి విమర్శించారు. జగ్గారెడ్డి ఆదివారం గాంధీ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాహుల్ గాంధీ బ్రాహ్మణుడు అని, వాళ్లుహిందువులని, బ్రాహ్మణులు హిందువులు కారా..? నీకేమైనా అనుమానం ఉందా..? అని బండి సంజయ్‌ను జగ్గారెడ్డి ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఎప్పుడూ కులం గురించి మాట్లాడలేదని, సోనియా గాంధీ ఏ మతం అని అడగడం విడ్డూరంగా ఉందని సంజయ్‌పై జగ్గారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను రెడ్డి అని తన భార్య గౌడ్ అని ఇప్పుడు మా ఆవిడని రెడ్డి అనే పిలుస్తారని ఆయన తెలిపారు. సోనియా గాంధీ భర్త రాజీవ్ గాంధీ బ్రాహ్మణుడని, కాబట్టి సోనియా గాంధీ బ్రాహ్మణ కుటుంబమే అవుతుందని జగ్గారెడ్డి పేర్కొన్నారు. భర్తది ఏ కులం అయితే అదే కులం భార్యకు వర్తిస్తుందని, ఇలాంటి విషయాలపై సంజయ్ అవగాహన పెంచుకోవాలని జగ్గారెడ్డి చురకలు అంటించారు.






## ప్రజా సమస్యలను తీర్చినప్పుడు కలిగే సంతృప్తి, మరెందులోనూ రాదు

- ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రజావాణికి అధికారులను పిలవలేదు
- మంత్రిగా రాష్ట్రవ్యాప్తంగా బాధ్యతలు మోస్తూనే.. నల్లగొండ సమగ్రాభివృద్ధి కోసం కృషి చేస్తున్నా..
- నల్లగొండ ప్రజల కోసం ఎల్లవేళల నా గుమ్మం తెరిచే ఉంటుంది
- ఆర్ ఆర్ ఆర్ హైదరాబాదు రూపురేఖలు మార్చేస్తుంది
- రెండు సంవత్సరాల లోపే శ్రీశైలం సొరంగ మార్గం పనులు పూర్తి...
- నల్గొండ ప్రజలకు నా శుభాకాంక్షలు..
- బోరింగ్ మిషన్ ద్వారా 840 మీటర్ల సొరంగాన్ని తవ్వడం జరిగింది
- నల్లగొండ సమగ్రాభివృద్దే నా ధ్యేయం
- రాష్ట్రరోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య): మంత్రిగా ఎంత బిజీగా ఉన్నప్పటికి నల్లగొండ నియోజకవర్గ ప్రజల కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని కొనసాగిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిఅన్నారు. ఆదివారం శ్రీనగర్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని మంత్రి నిర్వహించారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు.

ఆర్థిక ఇబ్బందులతో కాలేజీ ఫీజులు కట్టలేక, ఆసుపత్రుల్లో చికిత్స కోసం వచ్చిన అభ్యర్థనలను మానవత్వంతో పరిష్కరించి,వారి మోముల్లో సంతోషం నింపారు.రాష్ట్ర కెబినేట్ మంత్రిగా రాష్ట్రవ్యాప్త బాధ్యతలతో ఈ మధ్య ప్రజావాణి కార్యక్రమం కొంత ఆలస్యం జరిగిందన్న మంత్రి చెప్పారు.ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ దృష్ట్యా ప్రజావాణి కార్యక్రమానికి అధికారులను ఎవరిని పిలవలేదని పేర్కొన్నారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ చుట్టూరా నిర్మిస్తున్న రీజినల్ రింగ్ రోడ్డు ఆర్ ఆర్ ఆర్ నిర్మాణంతో తెలంగాణ రాష్ట్ర ప్రగతి మరో మెట్టు ఎక్కుతుందని ఆయన అన్నారు.రీజినల్ రింగ్ రోడ్డు పనులకు ఉత్తర భాగానికి టెండర్లు పిలిచామని,దక్షిణ భాగానికి సంబంధించి డీపీఆర్‌కు టెండర్లు పిలవడం జరిగిందని తెలిపా. త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు.గతంలో వైయస్సార్ సీఎంగా ఉన్నప్పుడు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించడం, దానికి దగ్గర్లోనే రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ ను, ఫైనాన్స్ డిస్ట్రిక్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

అదే విధంగా నగరం నుంచి శంషాబాద్ సఎయిర్ పోర్ట్ కు13 కిలోమీటర్లు పొడవైన పీవీ నరసింహారావు



ఫ్లైఓవర్ కట్టిన తర్వాత హైదరాబాద్‌కు మల్టీనేషన్ కంపెనీలు వచ్చాయని పేర్కొన్నారు.బెంగళూరులో ఎయిర్ ఫోర్టు నుంచి ఐటీ కంపెనీలకు వెళ్లాలంటే ట్రాఫిక్ వలన రెండు మూడు గంటల సమయం పడుతుందని, హైదరాబాదులో అలాంటి సమస్య తలెత్తకుండా, ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.

గత ఎన్నికల ముందు కేసీఆర్ ఔటర్ రింగ్ రోడ్డును కమిషన్ కోసం అమ్ముకున్నాడని విమర్శించారు.రు 30 వేల కోట్లతో రీజినల్ రింగ్ రోడ్డు పనులను ప్రారంభించాల్సి ఉన్న నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు.

రీజినల్ రింగ్ రోడ్డు,ఔటర్ రింగ్ రోడ్డుకు నడమ నిర్మిస్తున్న రేడియల్ రోడ్స్‌తో తెలంగాణ రూపురేఖలు మారడంతో పాటు,హైదరాబాదు ట్రాఫిక్ సమస్యకు పూర్తి పరిష్కారం లభిస్తుందని మంత్రి తెలిపారు.దశాబ్దాల నల్గొండ జిల్లా సాగు,త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు శ్రీశైలం టన్నెల్ బేరింగ్ మిషన్ పనులు ప్రారంభమయ్యాయన్నారు. అమెరికా నుంచి రాబిన్స్ బోరింగ్ కంపెనీ నుంచి వచ్చే మరో బేరింగ్ మిషన్ మద్రాసు పోర్టు వరకు వచ్చిందని తెలిపారు.రెండు సంవత్సరాల్లో శ్రీశైలం సొరంగం మార్గం పనులను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో శ్రీశైలం టన్నెల్,బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు పనులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆయన ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రాజెక్టులకు తగిన నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. కెసిఆర్,కేటీఆర్‌లతో పాటు కొంతమంది కులగణలో పాల్గొనకపోవడంపై విలేకర్లు అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ రాష్ట్ర పౌరులుగా అందరూ సర్వేలో పాల్గొనలని హితవు పలికారు. ఐదుసార్లు తనను ఎమ్మెల్యేగా గెలిపించిన నల్లగొండ నియోజక వర్గ ప్రజలకు తాను ఎల్లవేళల రుణపడి ఉంటానన్నారు.ఇచ్చిన హామీలన్నింటినీ పూర్తి చేస్తామని పేర్కొన్నారు.నల్లగొండ సమగ్రాభివృద్దే తన ధ్యేయమని, అన్ని రంగాలలో నల్లగొండలో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దామని పేర్కొన్నారు. ఇప్పటికే నల్గొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులను ప్రారంభించామని అవన్నీ పూర్తయిన తర్వాత నల్గొండ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్,నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, నల్లగొండ,తిప్పర్తి,కనగల్ మాజీ జడ్పిటిసిలు వంగూరి లక్ష్మయ్య,పాశం రామ్ రెడ్డి,నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్,కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుప్ రెడ్డి,డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి,పలువురు మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.






## క్రికెట్ క్లబ్ మండల అధ్యక్షులుగా వేణు యాదవ్

**చౌటుప్పల్, ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ మండల క్రికెట్ క్లబ్ సభ్యులు క్లబ్ అధ్యక్షుడు జొర్రీగల జ్ఞానేశ్ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశమై క్లబ్ నూతన అధ్యక్షుడిగా మున్సిపాలిటీలోని తంగడపల్లి గ్రామానికి చెందిన గుండెబోయిన వేణు యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత రెండు సంవత్సరాలుగా జోర్రీగల జ్ఞానేశ్ క్లబ్ అధ్యక్షునిగా పనిచేశారు. ఈ సందర్భంగా క్లబ్ నూతన అధ్యక్షుడు వేణు యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకున్న క్రికెట్ క్రీడాకారులకు కృతజ్ఞతలు తెలిపారు. తాను క్రీడాకారులకు అండగా ఉంటానని, క్రికెట్ క్రీడల ప్రోత్సాహానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుర్వి నరసింహగౌడ్, బొబ్బిళ్ల మురళి, ఎండి బాబా షరీఫ్, ఓ బాలరాజు, కే మల్లేష్, బి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలో విజేతలకు బహుమతులు ప్రధానం


**చౌటుప్పల్, ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ పట్టణంలో జేజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 3 లో భాగంగా ఆదివారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్ భాను వారియర్స్ - జగన్నాథ్ జాగ్వర్ మధ్య ఆఖరి బంతి వరకు ఉత్కంఠ వాతావరణంలో జరగగా భాను వారియర్స్ ఫైనల్ మ్యాచ్ గెలిచి మొదటి బహుమతిని, జగన్నాథ జాగ్వర్ రెండవ బహుమతిని గెలుచుకున్నాయి. మొదటి బహుమతిని వరగంటి భాను



ప్రకాష్ గౌడ్ స్పాన్సర్ చేయగా రెండవ బహుమతిని జే జే ఆర్ ఫౌండేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ స్పాన్సర్ గా నిలిచి విజేతలకు మొదటి బహుమతిగా రూ. 40వేలు, రెండవ బహుమతిగా రూ. 20వేలు నగదు తో పాటు షీల్డులను బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుర్వి నరసింహగౌడ్, బొబ్బిళ్ళ మురళి, ఎండి బాబా షరిఫ్, క్రికెట్ క్లబ్ మండల అధ్యక్షుడు గుండెబోయిన వేణు యాదవ్ తో పాటు క్రికెట్ క్రీడాకారులు, క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.

## వెంకటేష్ కుటుంబానికి బియ్యం పంపిణీ

**చౌటుప్పల్, ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి గ్రామ 5వ వార్డుకు చెందిన నిరుపేద బొల్లమోని వెంకటేష్ ఆకస్మికంగా మరణించడంతో అతని దశ దినకర్మకు తన వంతు సహాయంగా మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ పందుల రాజేష్ గౌడ్ ఆదివారం క్వింటాల్ బియ్యంను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ



కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రావుల స్వామీ, సామకూర యాదయ్య, బత్తుల లింగస్వామి, నక్క శ్రీను, బండి రాజు, చింతల రాజు, సోప్పరి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మండల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

### - ఓబిసి మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్

**ఆత్మకూర్ (ఎం),ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య):** అత్మకూరు మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం కోసం ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య గారు ఎంతో కృషి చేస్తున్నారని ఆత్మకూరు మండల ఓబీసీ అధ్యక్షులు బీర్ల ఫౌండేషన్ ఇంచార్జ్ బత్తిని ఉప్పలయ్య గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు నుండి హైస్కూల్ వరకు సెంట్రల్ లైటింగ్ తో కూడిన డబుల్ రోడ్డు పనుల కోసం కోటి 70 లక్షలు మంజూరు చేశారని,సిఆర్ఆర్ ద్వారా లింగరాజుపల్లి, మొరిపిరాల గ్రామాలకు5 కోట్ల 50 లక్షలు,ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా 80 లక్షలు,ఎంఆర్ఆర్ ద్వారా ఆత్మకూరు నుండి కొరటికల్,ఇప్పళ్ళ,పల్లెపహాడ్ వరకు రోడ్డు పనులకు రెండు కోట్ల యాభై లక్షలు



మంజూరు చేశారని, మండలంలోని వివిధ గ్రామాల కమ్యూనిటీ హాళ్ల కోసం కోటి రూపాయలను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. మండలంలోని పలు గ్రామాల చెరువులకు గోదావరి జలాలను సమకూర్చి వ్యవసాయ సాగు కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన వర్షం వ్యక్తం చేశారు.

# మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు సన్మానం

**చౌటుప్పల్, ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ పట్టణంలోనిలో చెరుకు రాకేష్ గ్రౌండ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, సీపీఎం మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్లు బత్తుల హిమబిందు అరుణ్ కుమార్, బొడిగె అరుణ బాలకృష్ణ, తాడూరి శిరీష పరమేష్, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, ఆకాష్ ప్రజా ఫౌండేషన్ చైర్మన్ దుబ్బాక ఆకాష్ రెడ్డి లను మార్నింగ్ వాక్ బ్యాచ్ సభ్యులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మార్నింగ్ సభ్యులు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా వారిని గెలిపించిన వార్డులలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం, వార్డుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారన్నారు. రానున్న రోజులలో రాజకీయంగా వారు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్నింగ్ వాక్ బ్యాచ్ అధ్యక్షులు వెల్తూరి జంగయ్య, ఉపాధ్యక్షులు ఉష్కాగుల వెంకటేశం, శ్రీశైలం, పొట్ట ప్రవీణ్, చింతల తిరుమల్ రెడ్డి, జటంగి రాజు, రవి, కాసర్ల సత్య వర్ధన్ రెడ్డి, పాక చిరంజీవి, మొగుదాల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీశ్రీశ్రీ శంకరా ఆశ్రమ షష్టమ వార్షికోత్సవము

### పంచాహానిక ఏకాదశ పాశు పాతస్ర రుద్ర మహా యజ్ఞంలు ముగింపు

**నల్గొండ టౌన్,ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య):**
నల్లగొండ పట్టణ కేంద్రంలోని హిందూపూర్(పాతబస్తీ) శ్రీశ్రీశ్రీ శంకర ఆశ్రమ షష్టమ వార్షికోత్సవం ను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ వార్షికోత్సవంలో త్రి సహస్ర రుద్రహెూమములు, పంచాహ్నిక ఏకదశ పాశుపతాస్త్ర రుద్రమహాయజ్ఞముల శ్రీ శ్రీ శ్రీ శంకరానందగిరి స్వామీజీ ఆశ్రమంలో పూర్ణాహుతితో రుద్ర మహా యజ్ఞములు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ శంకరా నందగిరి మహారాజ్ స్వామీజీ నాగసాధు పరంపర మాట్లాడుతూ ఈ రుద్రమహాయుగ్యములు లోక కళ్యాణం కోసమే నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈరుద్రమహాయజ్ఞములు ఈనెల12 నుండి16 ఆదివారం వరకు నిర్వహించినట్లు తెలిపారు.ఈ నెల12న మండపారాధన గణపతి పూజ పాలికా పూజఅంకురార్పణ,ఏకాదశ పాతుపశాస్త్ర రుద్రమహా యజ్ఞం ప్రారంభం తో,దత్త పారాయణం విష్ణు సహస్ర పారాయణములను వివరించడం జరిగిందని తెలిపారు.దత్త పారాయణం లలిత సహస్ర పారాయణం,దత్త పారాయణం పంచాక్షరి మహాయంత్ర పారాయణం రుద్ర పారాయణ,దత్త పారాయణం చండీ హెూమం తో పాటు ఆదివారం పూర్ణాహుతి తో పంచాహానిక ఏకాదశ పాశుపతాస్త్ర రుద్రమహా యజ్ఞములు ముగిసినట్లు తెలిపారు.అనంతరం భక్తులకు శ్రీశ్రీశ్రీ శ్రీశైలం మౌన స్వామి ఆశ్రమ పీఠాధిపతి శివ స్వామి, చాముండేశ్వరి మాత ఆశ్రమ పీఠాధిపతి లక్ష్మణ్ స్వామిజీ, సత్యనారాయ స్వామిజీ లు భక్తులకు



వారి సందేశాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పెరిక ఉమామహేశ్వర్, పడిదల నవీన్ కుమార్,రమేష్ రెడ్డి,నగేష్ జనార్దన్ రెడ్డి,దుర్గ,కిరణ్ గణేష్ ఉపేందర్, జివిటి,వెంకన్న,మహేష్ సురేష్ కుమార్,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

**భువనగిరి టౌన్, ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య):**
బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (BCWF- CITU) ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశంలు జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు. ఆదివారం రోజున స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయం , భువనగిరి లో బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (BCWF- CITU) జిల్లా కన్వీనర్ గొరిగే సోములతో కలిసి సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు క్యాలెండర్ , డైరీ ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై పోరాడుతున్న సంఘం సిఐటియు అని తెలియజేశారు. కార్మికుల హక్కులు కోసం పోరాడుతూనే మరోవైపు వారికి సమబంధించిన జిఓ లను, అధికారుల పూర్తి సమాచారాన్ని వివరాలతో సహా ఈక్యాలెండర్ లో ముద్రించడం అభినందనీయమైన యూనియన్ ని కొనియాడారు. ప్రతి భవన నిర్మాణ కార్మికునికి ఒక దిక్సూచిలా ఈ డైరీ ఉపయోగ పడుతుందని తెలియజేశారు.




ఈ ఆవిష్కరణలో BCWF జిల్లా కన్వీనర్ గొరిగే సోములు ,సి ఐ టి యు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ , యూనియన్ రాష్ట్ర కమిటి సభ్యురాలు కోట సుధారాణి, జిల్లా నాయకులు తూటి వెంకటేష్, వేముల సైదులు, యస్ కె.శ్రీను తదితరులు పాల్గొన్నారు.



### నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీనరసింహ ఆలయంలో

# మంత్రి కోమటిరెడ్డి ప్రత్యేక పూజలు

### మంత్రికి వేదాశీర్వచనం ఇచ్చిన వేద పండితులు

**నల్లగొండ టౌన్,ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య):** నల్లగొండ పట్టణంలోని 10వ వార్డు నీలగిరి కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో ఆదివారం జరిగిన యంత్ర,విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు .ఈ సందర్భంగా పండితులు మంత్రికి వేదాశీర్వచనం ఇచ్చారు. అనంతరం ఆలయం మొత్తం పరిశీలించిన మంత్రి, ఆలయ అభివృద్ధి కోసం అన్నివిధాలుగా అండగా ఉంటానని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్గొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య,తిప్పర్తి మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి,కనగల్ మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, 10వ వార్డు మాజీ కౌన్సిలర్ ప్రదీప్ నాయక్, 9వ వార్డు మాజీ కౌన్సిలర్ చిన్నాల అలివేలు జానయ్య,వివిధ వార్డులకు చెందిన పలువురు మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 19న చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి రోజున ప్రభుత్వ సెలవు దినం ప్రకటించాలి

### బజరంగ్ దళ్ ప్రముఖ్ సురంగల్ విజయ పాండు యాదవ్

**మొయినాబాద్ మున్సిపాలిటీ,ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య):**
రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మున్సిపాలిటీ ఫిబ్రవరి 19 తేదీన చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి రోజు సెలవు దినముగా ప్రకటించాలని బజరంగదళ్ ప్రముఖ్ సురంగల్ దుర్గం విజవ్ పాండు యాదవ్ నేటి శుభోదయ మీడియాతో ఒక ప్రకటనలో పేర్కొన్నారు మాట్లాడుతూ భారతదేశమంతటా నుంచి మద్దతు లభిస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంకి అక్టోబర్ 31 2023న పిటిషన్ దాఖలు చేశామన్నారు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని రాష్ట్ర సెలవు దినముగా డిక్లరేషన్



చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు ఈనెల ఫిబ్రవరి 19న చత్రపతి శివాజి జయంతిని సెలవు దినముగా ప్రకటించాలని తెలంగాణలోని అన్ని వర్గాల భారతదేశ పౌరులు అందరి తరపున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.

### నరేంద్ర మోడీ, రాహుల్ గాంధీల కులం ఏమిటో తెలవాలంటే

# దేశవ్యాప్తంగా కులగణన చేపట్టండి : లింగంగౌడ్

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య):**
దేశ ప్రధాని నరేంద్ర మోడీ కన్వర్టెడ్ బీసీ అని కాంగ్రెస్ వారు అంటే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీది ఏ కులమో చెప్పాలని బిజెపి వారు అంటున్నారని ఈ రెండు పార్టీ వాళ్లు ఒకరికి ఒకరు సవాల్ విసిరుకోవడం ఆపేసి నిజంగా దేశ ప్రజలకు వాస్తవాలు తెలవాలంటే కేంద్ర ప్రభుత్వం తక్షణమే అధికారికంగా దేశవ్యాప్తంగా కులగణన చేపడితే మోడీ,రాహుల్ గాంధీల కూలమెంతో అధికారికంగా తెలుస్తుందని నిజంగా బిజెపి పార్టీకి రాహుల్ గాంధీ కులం ఏమిటో తెలుసుకోవాలంటే ఈ పని చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.నిజంగా కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు బీసీలపై నిజంగా ప్రేమ, చిత్తశుద్ధి ఉంటే బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు కృషి చేయాలని లింగంగౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు శేఖర్ నక్క నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY







# విద్యార్థి లోకం తలచుకుంటే... అమెరికన్లు మన ఎంబసీ వద్ద విసాలకు క్యూకట్టాలి

- 10వ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాజీ సీబీఐ జాయింట్ డైరెక్టర్ జెడి. లక్ష్మీ నారాయణ.
- ఎగ్జామ్స్ అంటే భయం వద్దు.. పరీక్షలు అనే పండుగ ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూడాలి
- దేశ ప్రధాని పిలుపు పాటిస్తూ, డా. అబ్దుల్ కలాం సూచించిన మూడు మాటలను లక్ష్యం చేసుకోవాలని విద్యార్థులకు హితవు.
- ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పా ఠశాలల యాజమాన్య సంఘం సంయుక్తంగా రాక్ చర్చ్ ఆడిటోరియంలో నిర్వహించిన మోటివేషన్ క్లాస్‌కు హాజరైన 5000 వేల మంది టెన్త్ విద్యార్థులు.

**గండిపేట్,ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య):**
నేటి విద్యార్థి లోకం తలచుకుంటే మనదేశ ఎంబసీ వద్ద అమెరికన్లు భారత దేశ విసాల కోసం క్యూకట్టే రోజులు వస్తాయని మాజీ సీబీఐ జాయింట్ డైరెక్టర్ జెడి. లక్ష్మీ నారాయణ స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి వారి కన్న తల్లిదం డ్రులు గర్వపడేలా, తానుచదువుకున్న స్కూల్, కాలేజీకి చీఫ్ గెస్ట్ గా వెళతాను, మా సంతకాన్ని ఆటో గ్రాఫ్‌గా మార్చుకుంటామనే మూడు లక్ష్యాలను పెట్టుకుంటే చాలు దేశం ప్రపంచంలోనే నంబర్ వన్ స్థానంలోకి వెళ్లడం ఖాయమని ఆయన ఉద్ఘాటించారు. రాజేంద్ర నగర్, గండిపేట మండలాల ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాల ల యాజమాన్య సంఘం సంయుక్త ఆధ్వర్యంలో కిస్మత్ పూర్ రాక్ చర్చి ఆడిటోరియంలో ప్రేరణ పేరిట నిర్వహించిన 10 వ తరగతి విద్యార్థుల మోటివేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి జెడి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ఒక సంవత్సరంలో వచ్చే పండుగల కోసం మనం వేచి ఉంటామని, అదే విధంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు విద్యార్థులు పరీక్షలను ఓ పండుగగా భావించి



ఎప్పుడు పరీక్షలు వస్తాయా అని వేచి చూడాలని చెప్పారు. అందుకోసం రోజుకు ఏడు నుంచి ఎనిమిది గంటలు చదువుకోవడంతో పాటు పరీక్షలు పూర్తి అయ్యే వరకు సెల్ ఫోన్లను పక్కన పెట్టాలని సూచించారు. భారత జట్టు కెప్టెన్ గా దోని వరల్డ్ కంప్ కోసం, పివి సింధు పతకం సాధించడానికి వారి పోన్లు స్విచ్ ఆఫ్ చేశారని గుర్తు చేశారు. విద్యార్థులు పుస్తకం చదువుతున్నప్పుడు అందులో నుంచి ఏవిధంగా ప్రశ్న వస్తుందనే అంశం పై దృష్టి సారించాలన్నారు. పరీక్ష కేంద్రం లోకి వెళ్లాక కొద్ది సేపు ఎవ్వరితో మాట్లాడవద్దని, ప్రశ్నాపత్రం ఇచ్చాక దానిని పూర్తిగా చదవాలని, అప్పుడు అందులో మీకు వచ్చినవి, రానివి ఏమిటో గ్రహిస్తారన్నారు. రాసిన పరీక్ష జవాబు పత్రాలను అడిషనల్ పేప ర్లు ఒకసారి సరి చేసుకుని క్రమ పద్ధతిలో పెట్టి ఇవ్వాలన్నారు. పరీక్షలకు వెళ్లే పదో తరగతి విద్యార్థులను చూసి 21వ తేదీ నుంచి తెలంగాణలో పరీక్ష పేపర్లు భయపడాలన్నారు. పదవ తరగతి విద్యార్థులైన మీ ఈ ఒక్క జనరేషన్ దేశాన్ని మార్చగలదన్న ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు. అబ్దుల్ కలాం చెప్పి మూడు మాటలను విద్యార్థులు నేర్చుకోవాలని సూచించారు. మొదటిది మీ అమ్మానాన్నలు మీమ్మల్ని చూసి గర్వపడాలి, రెండవది మీరు చదువుకున్న స్కూల్ లేదా కాలేజీకి చీఫ్ గెస్ట్ గా వెళ్లాలి, మూడు మీ సంతకాన్ని జనంలోకి వెళితే ఆటో గ్రాఫ్ మార్చుకోవడమే అన్నారు. అందుకు ఏకగ్రాతతో చదువుకుంటేనే అది సాధ్యమని, పరీక్షలు అంటే భయం పోయి, పండుగలాంటి పరీక్షలు ఎప్పుడు వస్తాయా..? అని విద్యార్థులు వేచి చూడాల్సిన వాతావరణం ఏర్పర్చుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం అధ్యక్షుడు ఎస్.ఎన్.రెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎ. భరత్ కుమార్, జిల్లా సలహాదారు డా. జగన్మోహన్ రెడ్డి, డా.సి.ఎన్.రెడ్డి, సిరిష ఎవిఎస్, రాజేంద్రనగర్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రభాకరాచారి. శ్రవణ్ కుమార్, కోశాధికారి ఎస్ఆర్. రజినీకాంత్, కల్చరల్ సెక్రెటరీ బోయ లక్ష్మణ్, మండ సంఘం మాజీ అధ్యక్షుడు డా. సంజీవ, రాంబాబు, గండిపేట్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆనంద్, నర్సింహారెడ్డి, ప్రతినిధిలు ఎంపిచారి, ప్రకాష్ సింగ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# బస్సు, లారీ ఢీ - పాన్‌షాప్‌లోకి చొచ్చుకుపోయిన లారీ

**పాలకుర్తి, ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య):**
జనగామ జిల్లా, పాలకుర్తిలోని రాజీవ్ చౌరస్తాలో ఆదివారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. బస్సు, లారీ ఢీ కొనడం, లారీ ఆ రోడ్డు మీద ఉన్న పాన్ షాప్ లోకి చొచ్చుకుపోవడంతో పలువురికి గాయాలు అయ్యాయి. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి క్షతగాత్రులకు తగిన మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.
తొర్రూరు నుండి జగద్గిరిగుట్ట వెళ్లే బస్సు, తిరుమలగిరి నుండి స్టేషన్ ఘనపూర్ కు భారీ లోడుతో వెళ్తున్న లారీ ఢీ కొన్నాయి. ఢీ కొన్న లారీ చౌరస్తాలో గల ఒక పాన్ షాప్ లోకి చొచ్చుకువెళ్ళింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న ఆరుగురికి గాయాలవగా, వారిని వెంటనే పాలకుర్తి దవాఖానకు తరలించారు. అందులో ఒక్కరు సీరియస్ గా వున్నట్లు సమాచారం. సీరియస్ గా వున్న వ్యక్తిని జనగామ జిల్లా దవాఖానకు తరలించారు. సంఘటన స్థలానికి పాలకుర్తి ఎస్ ఐ దూలం పవన్ కుమార్ తన సిబ్బందితో చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.
స్పందించిన ఎమ్మెల్యే రోడ్డు ప్రమాదం విషయం తెలిసిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి స్పందించి ఫోన్ ద్వారా పోలీసులు, వైద్యులతో మాట్లాడారు. అవసరమైతే



క్షతగాత్రులను హైదరాబాద్ కు తరలించి మంచి వైద్యం అందించాలని, డాక్టర్లను ఆదేశించారు. క్షతగాత్రుల కుటుంబాలకు ప్రభుత్వం తరుపున కావాల్సిన సహాయం అందజేస్తామని, వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కాగా, ఆ సమయంలో చౌరస్తాలో పెద్దగా జనం లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పిందని, లారీ డ్రైవర్ నిద్ర మత్తులో ఉండటం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు అంటున్నారు. లారీ డ్రైవర్ పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలిసింది.

# 41 రోజులు దీక్షలు పూర్తి చేసిన శివ స్వాములు

### ఇరుముడితో శ్రీశైల క్షేత్రానికి బయలుదేరిన సురంగల్ శివ స్వాములు

### సురంగల్ గ్రామంలో ఘనంగా శివ స్వాముల ఇరుముడి పూజ...

**మొయినాబాద్, ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య):**
రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సురంగల్ గ్రామంలో ఆదివారం హనుమాన్ దేవాలయంలో ఘనంగా శివ స్వాముల పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నా ప్రసాద దాత కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం వెంకట్ రెడ్డి, సందర్భంగా మాట్లాడుతూ శివ స్వాములు 41 రోజులు మాలలు ధరించుకొని శివమల జపం చేసి శ్రీశైలం క్షేత్రానికి వెళ్ళిన స్వాములు దర్శనం మంచి జరుపుకొని మంచిగా తిరిగి రావాలని వారు కోరారు శివయ్య ఆశీస్సులు అందరిపైన ఉండాలని చల్లగా చూడాలని వారి కోరారు విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం



ప్రచార కార్యదర్శి కమ్మరి శ్రీనివాస్ చారి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కొత్తపల్లి విక్రం రెడ్డి, యాలాల గౌతమ్ రెడ్డి, సురంగల్ మాజీ వార్డు సభ్యులకు ఎలాగని విటయ్య గౌడ్,గౌడ సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎలుగని అశోక్ గౌడ్ కందికొండ మల్లేష్ గౌడ్, చాకలి యాదయ్య, ఎలాగని శ్రీనివాస్ గౌడ్,ఎలాగని దేవేందర్ గౌడ్,ఎలాగని మధు గౌడ్ గురు స్వామి ,బంటి స్వామి, మైసయ్య గౌడ్ స్వామి, ప్రశాంత్ గౌడ్ స్వామి, బన్నీ స్వామి, గణేష్ గౌడ్ స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం

- చేవెళ్ల నియోజకవర్గం బీఆర్ఎస్ యువ నాయకుడు కొంతం నాగేశ్వర్ రెడ్డి
- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకటరెడ్డిని ఘనంగా సన్మానించిన బాకారం జాగిర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**మొయినాబాద్ మున్సిపాలిటీ,ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య):**
మొయినాబాద్ మున్సిపాలిటీ రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని బిఆర్ఎస్ పార్టీ మొయినాబాద్ మండల అధ్యక్షులు దారెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు మొయినాబాద్ మండల పరిధిలో బాకారం జాగీర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు ఘనంగా శాలువా బొకేతో ఘనంగా సన్మానం చేశారు.
మండల అధ్యక్షులు దారెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రానున్న





స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీలు, జడ్పీ టీసీ, సర్పంచులు, బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని దీమ వ్యక్తం చేశారు యువకులకు బిఆర్ఎస్ పార్టీలో ప్రాధాన్యత ఉంటుందని అన్నారు పార్టీ కోసం కష్టపడ్డ వారికి మంచి గుర్తింపు కల్పించేలా అధిష్టానం ఆలోచిస్తుందని ఆయన అన్నారు నూతన అధ్యక్ష పదవి పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తానని నా పైన నమ్మకంతో ఈ బాధ్యతను అప్పజెప్పిన మాజీ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి, పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాకారం జాగీర్ గ్రామ మాజీ సర్పంచ్ బత్తుల సుధాకర్ యాదవ్, బిఆర్ఎస్ చేవెళ్ల నియోజకవర్గం యువ నాయకులు కొంతం నాగేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు




# నూతన వధూవరులను ఆశీర్వదించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు

**సికింద్రాబాద్,ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య):**
మల్కాజ్ గిరి ఏంపీ ఈటెల రాజేందర్ గారి వ్యక్తిగత సహాయకుడు సునీల్ గౌడ్, కీర్తనల వివాహము యాదగిరి గుట్టలోని రెడ్డి సంక్షేమ సంఘం భవన్ లో జరిగిన వివాహానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొల్లెపల్లి స్వామి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ శిక్షణ శిభిరాన్ని ప్రారంభించిన టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్


**ఎల్ బి నగర్, ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య):** మహేశ్వరం శ్రీమతి సోనియమ్మ కుటీరంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ శిక్షణ శిభిరానికి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరించి శిక్షణ శిభిరాన్ని




ప్రారంభించిన టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేన రెడ్డి , యువజన కాంగ్రెస్ జాతీయ ట్రైనింగ్ ఇంచార్జి సీతారామ్ లంభ, జాతీయ కో - ట్రైనర్ షీవి చౌహన్.

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి

**ఎల్ బి నగర్, ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య):**
ఆదివారం తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మల్‌రెడ్డి రాంరెడ్డి హయత్ నగర్‌లోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పూజా కార్యక్రమంలో





పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వివాహ మహోత్సవాలకు హాజరై, నూతన వధూవరులను స్వయంగా ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం సుఖశాంతులతో, ఆనందభరితంగా కొనసాగాలని హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వివాహ వేడుకలో పాల్గొన్న కుటుంబ సభ్యులు, బంధువులతో స్నేహపూర్వకంగా కలసి ముచ్చటించారు.
ఈ కార్యక్రమాల్లో AMC డైరెక్టర్ పన్యాల జైపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ధనరాజ్ గౌడ్, సునీల్, సోలిపురం వెంకట్రాం రెడ్డి, హయత్ నగర్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చెన్నగోని రవి, అస్లాం సహా అనేకమంది రాజకీయ, సామాజిక ప్రముఖులు, బంధువులు, మిత్రులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను:
వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాప్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును
పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183




## కేంద్ర బడ్జెట్ వ్యతిరేకంగా 18న భువనగిరిలో జరగనున్న
# వామపక్ష నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు



**భువనగిరి,ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణకు ఓరిగేదేమీ లేదు, తెలంగాణకు తీవ్ర నిర్లక్ష్య చూపింది, ఈ కేంద్ర బడ్జెట్ బడ్జెట్ కు వ్యతిరేకంగా ఈనెల 18వ తేదీన భువనగిరి జిల్లా కేంద్రంలో జరుగు వామపక్ష నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు.కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ విభజన హామీలను విస్మరించి సమగ్రాభివృద్ధి కోసం తగిన నిధులు కేటాయించడంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం ఈ బడ్జెట్ లో కూడా మొండి చేయి చూపిందని అన్నారు. వ్యవసాయ రంగానికి గతం కన్నా పదివేల కోట్లు తగ్గించారు, ఎరువుల సబ్సిడీకి 11 వేలకోట్లు తగ్గించారు, కార్మికుల కనీస వేతనం 26, రూపాయల పెంపు విషయం ఎక్కడ ప్రస్తావించలేదు. బలహీనవర్గాలు అయినా దళిత గిరిజనులకు బడ్జెట్ కేటాయింపులో నిరాశ మిగిలింది. దళితులకు బడ్జెట్ లో 16 శాతం కేటాయించవలసి ఉండగా కేవలం 5 శాతం మాత్రమే గిరిజనులకు 7 శాతం కేటాయించవలసి ఉండగా కేవలం రెండు శాతం మాత్రమే కేటాయించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో ఎంతో ప్రాధాన్యత కలిగిన మూసి పునర్జీవానికి నిధుల కేటాయింపు ఊసే లేదు. బిజెపి దాని మిత్ర రాష్ట్రాలను ఒక తీరుగా, ప్రతిపక్ష రాష్ట్రాలను ఒక తీరుగా చూడడం మోడీ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని వారు అన్నారు. ఇది కేవలం సంపన్నుల బడ్జెట్ గానే ఉన్నది తప్ప సామాన్యులకు ఈ బడ్జెట్ కేటాయింపులో ఒరిగింది ఏమీ లేదని వారు అన్నారు. అదేవిధంగా జిల్లాలో ట్రిబుల్ ఆర్, బీబీనగర్ లో ఉన్న ఎయిమ్స్, మూసి ప్రక్షాళన కోసం ఈ బడ్జెట్లో ప్రస్తావించలేక పోయిందని అన్నారు, ఈ తరుణంలో కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా ఈనెల18వ తేదీన భువనగిరి జిల్లా కేంద్రంలో జరుగు వామపక్ష నిరసన కార్యక్రమంను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## జాబ్ కార్డుతో సంబంధం లేకుండా
# భూమిలేని పేదలందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి



**మోత్కూరు, ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య):** జాబ్ కార్డు కలిగి జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో పనిచేసిన కూలీలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12 వేల రూపాయలు ఇస్తానన్న ప్రభుత్వ ప్రతిపాదనను ఉపసంహరించుకొని భూమిలేని ప్రతి పేద కుటుంబానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నాడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కొండగడప గ్రామంలో వ్యవసాయ కార్మికుల స్థితిగతులను తెలుసుకోవడానికి ఇంటింటికి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు భూమిలేని ప్రతి కుటుంబానికి 12 వేల రూపాయలు ఇస్తానని చెప్పి ,నేడు జాబ్ కార్డుకు, ఉపాధి హామీ పనికి లింకు పెట్టడం కరెక్ట్ కాదని అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ కార్డు కోసం దరఖాస్తు చేసుకుంటే జాబ్ కార్డు ఇవ్వడం లేదని చట్టం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వమే దానిని అమలు చేయకపోతే ఏలా అని ప్రశ్నించారు.

ఇప్పటికే పేదలు గతంలో ప్రభుత్వం ఇచ్చిన చెట్లు,పుట్టలు, గుట్టలకు సంబంధించిన భూములకు రైతు భరోసా కింద డబ్బులు ఇవ్వడంలేదని మరోపక్క భూమి ఉందనే పేరుతో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కూడా ఇవ్వ లేదని ఇలాంటి పరిస్థతులలో పేదల పరిస్థితి ఏమి కావాలో ప్రభుత్వమే చెప్పాలన్నారు.

గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, నూతన రేషన్ కార్డులు, పెన్షన్స్ కోసం అనేకమంది ఎదురుచూస్తున్నారని , ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇల్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వాలని, రేషన్ షాపుల ద్వారా కూడా 14 రకాల నిత్యవసర సరుకులను అందించాలని యాదగిరి డిమాండ్ చేశారు.

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ మాట్లాడుతూ వ్యవసాయ కూలీలుగా నూటికీ 70 % మంది మహిళలు పనిచేస్తున్నారని వారందరికీ కనీస కూలి రోజుకు 800 రూపాయలు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కూడా కల్పించాలని, వ్యవసాయ కూలీలకు వైద్యం కూడ ఉచితంగా అందించాలని ఆమె డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు చేతరాశి నర్సయ్య,, లెంకల యాదగిరి, సిహెచ్ ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## బీసీలకు 42% రిజర్వేషన్లపై
# అసెంబ్లీలో బిల్లు పెట్టాలి

### - గుండు వెంకటనర్సు డిమాండ్

**మోత్కూరు, ఫిబ్రవరి 16 (వార్త వేదిక సూర్య):** కుల గణన అదారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ సామాజిక వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ వెంటనే అసెంబ్లీలో బిల్లు పెట్టాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ, అసెంబ్లీలో తీర్మాణం చేసి, కేంద్రంపై ఒత్తిడి తెస్తామని చెప్పడంతో ఏమాత్రం ఉపయోగం లేదని, బిల్లు పెట్టి చట్టం చేయడం ద్వారానే బీసీలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయ ప్రయోజనాల కోసమే కుల గణన వ్యతిరేకిస్తున్నాయని, బీసీ కులాల ఆణగారిన అనేక సమాచార జాతులు ఇప్పటికి లెక్కల్లో లేవని, వెనకబడిన బీసీ సామాజిక వర్గాలకు అన్యాయం చేసేది కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ మేనని విమర్శించారు.. రాజ్యాగం ప్రకారం జనగణన, కులగణన చేపట్టవల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అయినప్పటికీ, బీసీల గురించి ఇక్కడ బీజేపీ నాయకులు మొసలి కన్నీరు కార్చడం కంటే, బీసీలపై నిజంగా ప్రేమ ఉంటే నరేంద్రమోడీని ఒప్పించి దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టేలా చేయ్యాలని కోరారు.



# పలు శుభాకార్యాలకు హాజరయిన ప్రభుత్వ విప్

**ఆత్మకూరు,ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య):** మండల కేంద్రంలో మండల కేబుల్ అసోసియేషన్ అధ్యక్షులు మూస చంద్రమౌళి గృహప్రవేశం చిన్నారుల నూతన వస్త్రాలం కరణలో , జె ఎ స్,ఫంక్షన్ హాల్లో తవిటి వారి వివాహం, వై బి ఆర్,ఫంక్షన్ హాల్లో జరిగినలోడి వారి వివాహం, పి స్, గార్డెన్ ఫంక్షన్ హాల్లో జరిగిన కొమిరెల్లి వారి వివాహ మహోత్సవ వేడుకలకు హాజరు అయి నూతన వస్త్రాలంకరణ చిన్నారులను, నూతన వధూ వరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు శ్రీ బీర్ల ఐలయ్య వారితో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరుపు యాదగిరి గౌడ్, స్థానిక పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్,పాక్స్ డైరెక్టర్ నోముల వెంకటరెడ్డి,బీసీ సెల్ మండల అధ్యక్షులు కట్టెకోల హన్మంతు గౌడ్, మాజీ ఎంపిటీసీ దిగోజు నర్సింహా చారి,ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్, మత్స్య శాఖ అధ్యక్షులు ఎద్దు వెంకటేశ్వర్లు, నాయకులు బీరం గూడెం శ్రీనివాస్ రెడ్డి,తవిటి రాములు, మురళి,అంబోజు శ్రీనివాస్, దొంతర బోయినా భాస్కర్, తవిటి వెంకటేష్,బొంత అంజయ్య, శ్రీను,కోరే మల్లేష్ తదితరులు పాల్గొన్నారుద.




# ప్రజా పాలనతో ప్రజలకు ఇక్కట్లు తాకట్లు!

తెలంగాణ ఇచ్చిన పార్టీగా ఒకసారి అవకాశం ఇవ్వమని, ప్రజల ఇబ్బందులను, సమస్యలను పరిష్కరిస్తామని,ప్రజా రంజక పాలన చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం. మార్పు పేరుతో గత సంవత్సర కాలంగా ప్రజలకు ఆరు గ్యారంటీలు ఇస్తామని చెప్పి పలుమార్లు దరఖాస్తు చేసుకోమని ఇక్కట్లు కు గురి చేస్తూ తాకట్లు పెడుతున్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 6 గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి దానికోసమే సమగ్ర సర్వే నిర్వహించి అందులో2023 డిసెంబర్ 28 నుంచి, 2024 జనవరి 6 వరకు, రైతు భరోసా కు, రేషన్ కార్డులకు, ఇందిరమ్మ ఇళ్లకు, పింఛన్లకు, ఉచిత కరెంటుకు,సబ్సిడీ గ్యాస్కుదరఖాస్తులు తీసుకోవడం జరిగింది. ప్రజలు వారి అవసరం రీత్యా ఇందులో ఆప్షన్ పెట్టుకోవడం జరిగింది. అయినా కూడా ప్రభుత్వం మరల ప్రతి పథకానికి పలుమార్లు దరఖాస్తు కోరడం జరిగింది. గ్రామ సభల్లో మరోసారి అర్జీలు పెట్టుకున్నారు, మీ సేవలో ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఇప్పటికీ పలుమార్లు దరఖాస్తులు చేసుకున్న ఒక్క రేషన్ కార్డు గాని, ఇల్లుగాని ఏదీ కూడా మంజూరు చేయలేదు. జనవరిలో నిర్వహించిన గ్రామసభల్లో విచిత్రంగా కేవలం దరఖాస్తుదారుల పేర్లు మాత్రమే గ్రామ సభలో చదివి వినిపించిరు. మంజూరు అయిన వారి పేర్లు ప్రకటించకపోవడం అత్యంత ఆశ్చర్యకరం నియమ నిబంధనలకు కూడా విరుద్ధం. గ్రామసభలో సెలెక్ట్ అయిన లబ్ధిదారుల పేర్లు చెప్పడమే ముఖ్య ఉద్దేశం కానీ ఈ ప్రభుత్వం దరఖాస్తుదారుల పేర్లు మాత్రమే చదివి కొత్త విధానానికి తెరలేపింది. ముఖ్యంగా రేషన్ కార్డుల విషయంలో గతంలోని దరఖాస్తు చేసి చాలావరకు జిల్లా సివిల్ సప్లై అండ్ కలెక్టర్ లాగిన్ లో పెండింగ్లో ఉన్నవి వీటిని మంజూరు చేస్తే సరిపోతుంది. అదేవిధంగా పింఛన్ల కూడా గతంలోనే దరఖాస్తు చేసుకోవడం జరిగింది . అవి మంజూరు చేస్తే చాలు. అంతేకాకుండా ఎక్కడ చూసినా మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఈ పథకాలకు ప్రజలు నిరంతరం దరఖాస్తు చేసుకోవచ్చని ఇది నిరంతర ప్రక్రియ అని వాటిని సాగ తీసే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలు గత ప్రభుత్వం చేసిన పథకాలను కొనసాగిస్తూనే కొత్త పథకాలు నూతన అవకాశాలు ఇస్తారని మార్పు పేరుతో మరింత అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందిస్తారని ఆశతో ఎదురు చూస్తుంటే దరఖాస్తుల పేరుతో ప్రజలను అయోమయానికి గురి చేస్తూ కాలయాపన చేస్తున్నారు. సబ్బండ వర్గాలప్రజల వివరాలు సర్వే రూపంలో ప్రభుత్వం దగ్గర ఉన్న కుడా దరఖాస్తులతో ప్రజలను ఇక్కట్లకు తాకట్లకు గురి చేయకుండా అభివృద్ధి పలాలు సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందజేయాలని ప్రజా పాలనను చిత్తశుద్ధితో అంతఃకరణ శుద్ధితో అందజేయాలని ఆశిద్దాం. ముఖ్యంగా పాలనపరమైన విషయంలో సహచర మంత్రులు సహకరించడం లేదని స్వయంగా ముఖ్యమంత్రి విలేకరుల సమావేశంలో చెప్పడం విశ్వసనీయంగా తెలిసింది. పదవుల కోసం ప్రాకులాడం తప్ప ప్రజలకు మంచి చేయాలని ఆలోచన లేదు ఈ ప్రజా ప్రభుత్వ పెద్దలకు కావున సాధ్యమైనంత వరకు మంత్రివర్గ విస్తరణ ముఖ్యమైన ఎన్నికల హామీలను నెరవేర్చి ప్రజల మన్ననలు పొంది ప్రభుత్వం ప్రజల యొక్క మన్ననలు పొందాలి. వారు ఏదైతే ఆశించి అవకాశమిచ్చారు దాన్ని నిలుపుకోవాలి.



**వ్యాసకర్త**

**- కూనూరూ శ్రీనివాస్ గౌడ్**



## వడ్డెర కాలనీలో వీధి లైట్లు వెలగటం లేదు

**మోత్కూరు, ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య):** మోత్కూరు పట్టబంలో వడ్డెర కాలనీలో వీధి లైట్లు వెలగటం లేదని ఆ కాలనీ వాసులు తెలిపారు. ఈ విధిలైట్లు లేక చిమ్మ చీకట్లో బయటికి వెళ్లాలంటే కాలనీ త్రీవ ఇబ్బందులు పడుతున్నారని ,మున్సిపల్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.



## స్నేహితుని కుటుంబానికి పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయం

**ఆత్మకూర్(ఎం),ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య):** తమతో బాల్యంలో చదివిన స్నేహితుడు నేడు తండ్రిని కోల్పోయి కష్టాల్లో ఉన్న స్నేహితునికి అండగా ఉండాలని తలచి చిరుసాయం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు.పల్లెర్ల గ్రామానికి చెందిన కొమ్ము నరేష్ తండ్రి నర్సయ్య మరణించారు. వారితో చదువుకున్న 2008-9, 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు అప్పటి ప్రధానోపాధ్యాయులు వెంకన్న స్ఫూర్తితో వారి కుటుంబానికి 14,050 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారు మాట్లాడుతూ చిన్నప్పుడు కలిసి చదువుకున్నాము కావున కష్టాల్లో ఉన్న స్నేహితులకి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్నెబోయిన రవికుమార్ బోలుగుల్ల నరేష్ మోత్కూర్ శేఖర్ బైరోజు నరేష్ 2008-9,10వ తరగతి బ్యాచ్ స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీభక్తాంజనేయ స్వామి దేవస్థానానికి 51,116 విరాళం

**మోత్కూరు,ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం రాగిభావి గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయానికి అదే గ్రామానికి చెందిన ఏసిపి కడారి వెంకట్ రెడ్డి విజ్ఞప్తి మేరకు



ప్రముఖ వ్యాపారవేత్త బద్దం వెంకట్ రెడ్డి ఆలయ నిర్మాణానికి 51 ,116 చెక్కు రూపంలో ఆదివారం నాడు రాగిబావి గ్రామంలో అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు పసునూరి చంద్రారెడ్డి ,శంషాబాద్ ఏసీపీ భాస్కర్ గౌడ్ , ఏ.ఎస్.ఐ. ఆశోక్ గౌడ్ ,భా.జ.పా.జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన శ్రీనివాస్ గౌడ్

**మోత్కూరు,ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య):** మోత్కూరు పట్టణానికి చెందిన చిర్ర బోయిన మంజుల - కొమురయ్య దంపతుల ఏకైక కుమార్తె ప్రత్యూష - మదు యాదవ్ తో వివాహం ఆదివారం నాడు మోత్కూరులో వై జె ఫంక్షన్ హాల్లో జరిగింది. నూతన దంపతులను బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆశీర్వదించారు. ఆయన వెంట జనంసాక్షి గుండాల విలేకరి బుంగపట్ల యాకయ్య స్థానికులు పిట్టలలిచంద్రయ్య కొమురయ్య తదితరులు ఉన్నారు.



## రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబానికి ఆర్థికసాయం చేయూత

**మోత్కూరు,ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామానికి చెందిన శ్యామ్ శెట్టి కృష్ణమూర్తి కుటుంబ సభ్యులతో ఇటీవల మహారాష్ట్రలోని షిరిడి దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఔరంగాబాద్ -శిరిడి మధ్య రోడ్డు ప్రమాదంలో " తన కుటుంబ సభ్యులు శ్యామ్ శెట్టి ప్రేమలత ప్రసన్నలక్ష్మి అక్షిత వైద్విక్ నలుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ప్రముఖ వ్యాపారవేత్త ఏగమాటి రాంరెడ్డి ,డిసిసి ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్రపటలకు పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం 20 వేల రూపాయలు



ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో ప్రమాదంలో నలుగురు ప్రాణాలు కోల్పోవడం అంతంత బాధాకరమని..ఆ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహ్మద్ సమీర్, మాజీ సర్పంచ్ ఎర్రవెల్లి యాదయ్య, ఓబీసీ విభాగం మండల ఉపాధ్యక్షుడు కస్తూరి వీరస్వామి, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి కారుపోతుల వెంకన్న గౌడ్, టౌన్ అధ్యక్షుడు కొనతం నరేందర్ రెడ్డి, నాయకులు కెమిడి సైదులు, గాధగాని శ్రీనివాస్, అలకుంట్ల నర్సింహ్మా, అలకుంట్ల శ్రీను, శేఖర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.






## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండల పరిధిలోని గోడకొండ్ల మాజీ సర్పంచ్ అంగిరేకుల విజయ - గోవర్ధన్ గార్ల కుమారుడు వివాహ మహోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం నాడు హైద్రాబాద్‌లోని శంషాబాద్ మేఫైర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, మాజీ సర్పంచ్ ముచ్చర్ల గిరి,నర్సి రెడ్డి,డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భా.జ.పా.నాయకులు

**మోత్కూరు ,ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య):** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పులి సరోత్తం రెడ్డిని భారీ గెలిపించాలని కోరుతూ బా.జ.పా.నాయకులు హైదరాబాద్‌లో ఉంటున్న



ఉపాధ్యాయుల ఇంటింటికి తిరిగి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బా.జ.పా.జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, భువనగిరి పార్లమెంట్ నాయకులు తుమ్మల మురలీధర్ రెడ్డి, బా.జ.పా. మోత్కూరు మండల అధ్యక్ష కార్యదర్శులు గూదే మధుసూదన్ ,రాధారపు మల్లేశం, నాయకులు వల్లపు మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


## నేడు శ్రీరామలింగేశ్వర ఆలయంలో అన్నదానం

**మోత్కూరు,ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య):**
తెలంగాణ ఉద్యమ కారుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) ఈ నెల 17 జన్మ దినం సందర్భంగా మోత్కూరు పట్టణంలో బి.ఆర్.ఎస్ యూత్ రాష్ట్ర కార్యదర్శి నేవురి ధర్మేంధర్ రెడ్డి ఆధ్వర్యంలో అంభేదర్ చౌరస్తా నుండి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు బి.ఆర్.ఎస్. పట్టణ మాజీ కార్యదర్శి గజ్జి మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి, ఆలయంలో భక్తులకు అన్నదానం కార్యక్రమన్ని చేపడు తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారులు, కేసీఆర్ అభిమానులు బి.ఆర్.ఎస్ కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## నవదంపతులను ఆశీర్వదించిన టిపిసిసి సభ్యులు & పిఏసిఎస్ చెర్మెన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి

**దేవరకొండ, ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య):** పీఏ పల్లి మండలం మల్లాపురం గ్రామానికి చెందిన మైనాంపటి వెంకట్ రెడ్డి గార్ల కుమార్తె వివాహ మహోత్సవ వేడుకల్లో భాగంగా నేడు కొండమల్లెపల్లి దేవరకొండ రోడ్డు గల జానప్రియ గార్డెన్



లో జరిగిన వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొని,నవ దంపతులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన పిసిసి సభ్యులు కొండమల్లేపల్లి పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం - పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

- గ్రీన్ ఇండియా చాలెంజ్ వృక్షార్చన ం కార్యక్రమంలో మేము సైతం
- 7న కేసీఆర్ పుట్టినరోజును ఘనంగా నిర్వహిద్దాం
- దేవరకొండలో గ్రీన్ ఇండియా చాలెంజ్ వృక్షార్చన పోస్టర్లు ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ, ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య):** మొక్కలు నాటుదాం - పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఆదివారం దేవరకొండ పట్టణంలో తెలంగాణ జాతిపిత, అభివృద్ధి ప్రదాత, మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజును పురస్కరించు కొని ఈ నెల 17న, గ్రీన్ ఇండియా చాలెంజ్ రూప కర్త జోగినపల్లి సంతోష్ కుమార్ పిలుపుమేరకు మొక్కలు నాటే వృక్షార్చన కార్యక్రమ పోస్టర్లను బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభి వృద్ధి కోసం నిరంతరం పరితపించే నాయకుడు కెసిఆర్ జన్మ దిన సందర్భంగా దేశవ్యాప్తంగా వృక్షార్జన కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుండి వాతావరణంలో సమతుల్యతను కాపాడడంలో మాజీ ఎంపీ సంతోష్ కుమార్ గారి కృషి వెలకట్టలేనిదని అన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని పిలుపుని చ్చారు. వాతావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు.పర్యావరణ పరిరక్షణ కొరకై శ్రమిస్తున్న వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,బోడ్డుపల్లి కృష్ణ,యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు పొట్ట మధు,మకాం చంద్రమౌళి బి ఎన్ ఆర్ బాబా,ఆఫ్రోజ్, ఎస్ కె జమిర్ బాబా,గందురి లక్ష్మణ్,శాదబ్,శ్రీను, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శాసన మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డితో వివాహ మహోత్సవంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్

**దేవరకొండ, ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం పెద్ద ఆడిశర్ల పల్లి మండల మాజీ జడ్పీటీసీ, మాజీ ఎంపీపీ శ్రీ కీ.శే" జెట్టమోని అంజయ్య- ఇందు గార్ల కూతురు సాయి శ్రీ రమేష్ యాదవ్‌ల వివాహం చిలకమర్రి వద్ద ఉన్న ప్రేమ్ గార్డెన్స్ ఎసి కన్వెన్షన్ హాల్లో జరిగింది.ఇట్టి వివాహ కార్యక్రమానికి రాష్ట్ర శాసన మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి తో పాటు దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శిరందాస్ కృష్ణయ్య, మాజీ ఎంపీపీ నల్ల గాస్ జానీ యాదవ్, కొండ మల్లేపల్లి మాజీ జడ్పీటీసీ సలదారులు యుగెంధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ యాదగిరి, కర్నాటి శేఖర్, పలు వురు ప్రజాప్రతినిధులు,నాయకులుకార్యక్రమంలో పాల్గొన్నారు.





## వాట్సాప్ గ్రూప్‌లో పెట్టిన పోస్ట్‌కు వెంటనే స్పందించిన మున్సిపల్ కమీషనర్

**మోత్కూరు, ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని వడ్డెర కాలనీలో గత 3,4 రోజుల నుంచి చెత్త తీసుకపోకపోవడంతో దుర్వాసనంతో భరించలేక పోతున్నామని ఆ కాలనీ చెందిన ఓ యువకుడు మన మోత్కూరు వాట్సాప్ గ్రూప్ లో చెత్త ఉన్న ఫోటోతో పోస్ట్ చేయడంతో వెంటనే మున్సిపల్ కమీషనర్ సతీష్ కుమార్ స్పందించి చెత్తను అక్కడి నుంచి తీసుకెళ్లాలని సిబ్బంది ఆదేశించడంతో అక్కడి నుంచి చెత్తను ట్రాక్టర్ ద్వారా తీసుకెళ్లారు. తమ విజ్ఞప్తిని వెంటనే పరిగణనలోకి మున్సిపల్ కమీషనర్‌కు ఆ కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.





### నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీనరసింహ ఆలయంలో

## మంత్రి కోమటిరెడ్డి పూజలు

**మంత్రికి వేదాశీర్వచనం ఇచ్చిన పండితులు**

**నల్లగొండ, ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య):**
నల్లగొండ పట్టణంలోని 10వ వార్డు నీలగిరి కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో ఆదివారం జరిగిన యంత్ర, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పండితులు మంత్రికి వేదాశీర్వచనం ఇచ్చారు.

అనంతరం ఆలయం మొత్తం పరిశీలించిన మంత్రి, ఆలయ అభివృద్ధి కోసం అన్నివిధాలుగా అండగా ఉంటానని ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్గొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, తిప్పర్తి మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, కనగల్ మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, 10వ వార్డు మాజీ కౌన్సిలర్ ప్రదీప్ నాయక్, 9వ వార్డు మాజీ కౌన్సిలర్ చిన్నాల అలివేలు జానయ్య, వివిధ వార్డులకు చెందిన పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## పలు శుభకార్యాల్లో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 16(వార్తా వేదిక సూర్య):** శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామానికి చెందిన భూపతి యాదయ్య కుమారుడి వివాహానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు..అనంతరం నకిరేకల్ మండలం కడపర్తి గ్రామానికి చెందిన లింగంపల్లి అంజనేయులు కుమారుడి వివాహానికి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు..అనంతరం నకిరేకల్ పట్టణానికి చెందిన చౌగోని సంతోష్ కుమారుడి మొదటి జన్మదిన వేడుకలో పాల్గొన్ని చిన్నారిని దీవించారు..అనంతరం శాలిగౌరారం మండలం పెర్కకొండారం గ్రామానికి చెందిన ఆవుల వీరయ్య కుమారుడి వివాహానికి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు..అనంతరం నకిరేకల్ మండలం టేకులగూడెం గ్రామానికి చెందిన టేకుల లింగారెడ్డి కుమారుడి వివాహానికి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు..

## జిల్లా వ్యాప్తంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య):** జిల్లా వ్యాప్తంగా మాన్యులు, రాష్ట్ర సాధకులు,జాతిపిత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించాలి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం హయాంలో నిర్మించిన కలెక్టరేట్,మెడికల్ కళాశాల, డబుల్ బెడ్ రూమ్, గురుకుల పాఠ శాలలు, గ్రామపంచాయతీ, బస్తీ దవఖానాలు, రైతు వేదికల వద్ద తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించాలి అని ఆయన కోరారు .పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ చైర్మన్లు, మాజీ సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు,మాజీ ఎంపీటీసీలు,పార్టీ గ్రామ అధ్యక్షులు,పార్టీ ముఖ్య నాయకులు,యువజన, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



## వృద్ధుల ఆశ్రమంను సందర్శించిన హిందూ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు సిరిప్రోలు ఉమా భారతి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య):** నల్గొండ సమీపంలోని సందనపల్లి లో గల శ్రీ సేవా చారిటబుల్ ట్రస్ట్ వృద్ధుల ఆశ్రమంను, హిందూ ఫౌండేషన్ చైర్మన్ రమేష్ నేత ఆదివారం సందర్శించారు. ఆశ్రమ సభ్యులకు ఆహారం అందించి మహిళలకు చీరలు అందజేసారు.

ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు రవి, ఫౌండేషన్ నారీదళ సభ్యులు రేణుక పద్మశ్రీ పద్మ కవిత జయ లక్ష్మి రాజలక్ష్మి సుమలత తదితరులు పాల్గొన్నారు.





## 21 నుంచి స్ట్రీమింగ్‌కు
# వస్తున్న "మార్కో"

ఉన్ని ముకుందన్ బ్లాక్ బస్టర్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ మార్కో ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా ఈ నెల 21వ తేదీ నుంచి ఆహాలో స్ట్రీమింగ్ కానుంది ఓవర్సీస్ లో ఈ నెల 18వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కు వస్తోంది. ఈ చిత్రాన్ని దర్శకుడు హనీఫ్ అదేని రూపొందించారు.

క్యూబ్ ఎంటర్ టైన్ మెంట్స్, ఉన్ని ముకుందన్ ఫిలింస్ సంయుక్తంగా నిర్మించాయి. ఉన్ని ముకుందన్ తో పాటు సిద్దిక్, జగదీష్, అభిమన్యు ఎస్ తిలకన్, కబీర్ దుహాన్ సింగ్, అన్సన్ పాల్, యుక్తి తరేజా కీలక పాత్రల్లో నటించారు. గతేడాది డిసెంబర్ 20న వరల్డ్ వైడ్ రిలీజ్ మలయాళ చిత్ర పరిశ్రమలో అత్యధిక వసూళ్లు సాధించింది. మార్కో తెలుగులోనూ రిలీజై ఘన విజయాన్ని అందుకుంది. ఆహా ఓటీటీ ద్వారా మార్కో సినిమా మరింతమంది మూవీ లవర్స్ కు రీచ్ కానుంది.



# సూర్యతో మొండేటి

సూర్య కథానాయకుడిగా చందు మొండేటి దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా చిత్రానికి కొన్నాళ్ల క్రితం బీజం పడిన సంగతి తెలిసిందే. సూర్యకి చందు అదిరిపోయే హిస్టారికల్ సబ్జెక్ట్ చెప్పినట్లు..ఆయన అంగీకరించి నట్లు కొన్ని 'కంగువా' సమయంలో మీడియాలో కథనాలు వెడెక్కించాయి. 'కార్తికేయ -2' తర్వాత చందు చేయబోయేది ఇదే సినిమా అవుతుందని కూడా అప్పట్లో గట్టి ప్రచారం జరిగింది. కానీ ఆ తర్వాత మళ్లీ ఈ ప్రాజెక్ట్ పై ఎలాంటి అప్ డేట్ రాలేదు. సూర్య వేర్వేరు సినిమాలో బిజీగా ఉండటం.. చందు కూడా 'తండేల్' సినిమాతో బిజీ అవ్వడంతో? సూర్య-చందు ప్రాజెక్ట్ పై మళ్లీ ఎలాంటి ప్రచారం తెరపైకి రాలేదు. ఈనేపథ్యంలో తాజాగా ఈ ప్రచారమంతా నిజమేనని...ఇద్దరు కలిసి భారీ పాన్ ఇండియా సినిమా తీయబోతున్నట్లు చందు మొండేటి ప్రకటించాడు.

అలాగే సినిమా స్టోరీ లైన్ కూడా లీక్ చేసారు. ఇదో పిరియాడిక్ సబ్జెక్ట్ అని, 300 ఏళ్ల క్రితం నాటి చరిత్రను ఆధారంగా చేసుకుని రాసిన సబ్జెక్ట్‌గా తెలిపారు. ఇప్పటికే సూర్యకి స్టోరీ వినిపించినట్లు... ఆయన కూడా ఒకే చేసినట్లు పేర్కొన్నారు. 'కార్తికేయ 3' సినిమా కంటే ముందే సూర్యతో ఈ సినిమా చేయాలని ఉందని వెల్లడించారు. దీంతో ఈ ప్రాజెక్ట్ విషయం లో చందు మొండేటి ఎంత సీరియస్ గా ఉన్నారు? అన్నది అద్దం పడుతుంది. అయితే ఈ ప్రాజెక్ట్ ముందుకు కదలాలంటే? సూర్య ముందుకు రావాలి. కంగువ సూర్య తొలి పాన్ ఇండియా చిత్రం డిజాస్టర్ అయింది. దీంతో ఆయన కొన్నాళ్ల పాటు ప్రయోగాలకు దూరంగా ఉంటానని అన్నారు.

# బాలయ్య ఎనర్జీ నెక్స్‌ట్ లెవెల్



నందమూరి బాలకృష్ణ ఎనర్జీ గురించి ఆయన స్టామినా గురించి ఎంత చెప్పినా తక్కువే. తెర మీద మాస్ హీరోగా కనిపించడమే కాదు ఆఫ్ స్క్రీన్ కూడా బాలకృష్ణ ఫుల్ ఎనర్జిటిక్ గా కనిపిస్తారు. తెర మీద అయినా క్యారెక్టరైజేషన్ లిమిటేషన్స్ ఉంటాయేమో కానీ ఆఫ్ స్క్రీన్ అది ఉండదు. అందుకే బాలకృష్ణ ఎనర్జీ డబుల్ ట్రిపుల్ కనిపిస్తుంది. శనివారం రాత్రి బాలయ్య తనలోని జోష్ ని ప్రదర్శిస్తూ ఫ్యాన్స్‌కి ఫీస్ట్ అందించాడు. ది యుఫోరియా మ్యూజికల్ నైట్ ఈవెంట్ లో భాగంగా బాలకృష్ణ స్టేజ్ ఎక్కి దడదడలాడించేశారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో పాటుగా మంత్రులు కూడా ఈ ఈవెంట్ లో పాల్గొన్నారు. ఈ ఈవెంట్‌లో బాలకృష్ణ ఎనర్జీ అదిరిపోయింది. ఈవెంట్ లో భాగంగా బాలయ్య బాబు స్టేజి ఎక్కి పాట పాడటమే కాదు డ్రమ్స్ వాయించి అదరగొట్టేశారు. ఎప్పటిలానే బాలకృష్ణ స్టేజ్ ఎక్కి తన సినిమాలో పాట పాడారు. సుగుణ సుందరి సాంగ్ ని ఆలపించి ఫ్యాన్స్ లో జోష్ నింపిన బాలయ్య బాబు ఆ పక్కనే శివమణి డ్రమ్స్ వాయిస్తుంటే వెళ్లి ఆయనతో కలిసి డ్రమ్స్ వాయించి ఫ్యాన్స్ లో హుశారు రెట్టింపు చేశాడు. ఈ ఈవెంట్ లో ఈ మూమెంట్ ని నందమూరి ఫ్యాన్స్ సూపర్ గా ఎంజాయ్ చేశారని చెప్పొచ్చు. ఈవెంట్ ని సక్సెస్ చేయడంలో బాలయ్య తన వంతుగా సాంగ్ పాడటమే కాదు ఫ్యాన్స్ కి పూనకాలు తెప్పించేలా డ్రంస్ కూడా వాయించారు. బాలకృష్ణ స్టేజ్ ఎక్కిన దగ్గర నుంచి దిగే వరకు ఒకటే సందడి చేశారు. బాలయ్య ఎనర్జీ చూసిన చాలామంది ఫ్యాన్స్ అవాక్కయ్యారు. ఈవెంట్ ఏదైనా బాలకృష్ణ ఉన్నాడు అంటే అదిరిపోవాల్సిందే అనే రేంజ్ లో ఆయన జోరు కొనసాగిస్తారు. ది యూపోరియా ఈవెంట్ గ్రాండ్ సక్సెస్ అవ్వడంలో థమన్ ట్రూప్ తో పాటు బాలకృష్ణ కూడా తన వంతు సహకారం అందించారని చెప్పొచ్చు. ఈ మ్యూజికల్ ఈవెంట్ లో థమన్ తన కంపోజిషన్ లో వచ్చిన అన్ని సూపర్ హిట్ సాంగ్స్ పాడి మ్యూజిక్ లవర్స్ ని అలరింపచేశారు. ఈవెంట్ లో పవన్ కల్యాణ్, బాలకృష్ణ ఒకే ఫ్రేం లో కనిపించి సినీ లవర్స్ ని సూపర్ ఖుషి చేశారు.



# మార్చి7న 'రేఖా చిత్రం'

మలయాళ క్రైమ్, థ్రిల్లర్, మిస్టరీ చిత్రాలు ఎంత ఉత్కంఠగా సాగుతాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ప్రస్తుతం ఇలాంటి ఓ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన 'రేఖా చిత్రం' సోనీ లివ్‌లో రాబోతోంది. ఈ చిత్రానికి జోఫిన్ టి. చాకో దర్శకత్వం వహించారు. కావ్య ఫిల్మ్ కంపెనీపై వేణు కున్నప్పిల్లి నిర్మించిన ఈ చిత్రానికి థియేటర్లలో మంచి రెస్పాన్స్ వచ్చింది. మాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద 75 కోట్ల వసూళ్లను సాధించి రికార్డులు నెలకొల్పింది. మలక్కప్పర ప్రాంతంలో జరిగే ఘటనలు, పోలీసు ఇన్‌స్పెక్టర్ వివేక్‌ను కలవరపరిచే ఆత్మహత్య కేసు చుట్టూ ఈ కథ తిరుగుతుంది. అయితే ఆ కేసుని ఎంతకీ ఛేదించలేకపోతాడు. ఎటు వెళ్లినా కేసు ఓ కొలిక్కి రాదు. చివరకు ఈ కేసు.. మరో కేసుకి లీడ్ ఇస్తుంది. సినిమా షూటింగ్, అందులో మిస్ అయిన ఓ వ్యక్తి.. పాతిపెట్టిన శవం దొరకడం వంటి ఘటనలతో ట్విస్టుల మీద ట్విస్టులు వస్తుంటాయి. గ్రిప్పింగ్ కథనం, ఊహించని మలుపులతో ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగే ఈ చిత్రం సోనీ లివ్‌లోకి మార్చి 7న రాబోతోంది. ఈ సందర్భంగా ఆసిఫ్ అలీ మాట్లాడుతూ..'వివేక్ పాత్రకు జీవం పోయడం, ఆ కారెక్టర్‌కు న్యాయం చేయడం నాకు ఓ పెద్ద సవాలుగా అనిపించింది. ఇలాంటి పాత్రలు పోషించడం అంత సులభం కాదు. ప్రేక్షకుల అంచనాలు, ఊహకు అందకుండా ఈ చిత్రం సాగుతుంది. వాస్తవానికి, ఊహకు మధ్య ఆడియెన్స్ నిజాన్ని కనిపెట్టేందుకు ప్రయత్నిస్తూనే ఉంటారు. థియేటర్లలో మా సినిమాకు అద్భుతమైన స్పందన లభించింది. మార్చి 7న సోనీ లివ్‌లోకి మా చిత్రం రాబోతోంది. ఓటీటీ ఆడియెన్స్‌ని కూడా మా సినిమా మెప్పిస్తుందని ఆశిస్తున్నాను' అని అన్నారు.




## అద్భుత పెర్‌ఫార్మెన్స్‌తో
# రుహాని

రుహానీ శర్మ పరిచయం అవసరం లేదు. చిలసౌ చిత్రంలో సుశాంత్ సరసన నాయికగా నటించింది. మొదటి సినిమాతోనే ఈ బ్యూటీ తనదైన నట ప్రతిభతో ఆకట్టుకుంది. ఆ తర్వాత 'డర్టీ హరి' లాంటి బోల్డ్ మూవీలో అద్భుత పెర్ఫామెన్స్‌తో ఆకట్టుకుంది. హిట్ - ది ఫస్ట్ కేస్ చిత్రంలో మరోసారి ఫ్యాన్స్ ని ఆకట్టుకుంది. తెలుగు-తమిళంలో వరుసగా అవకాశాలు అందుకుంది. నేచురల్ బ్యూటీ రుహానీ సోషల్ మీడియాల్లోను భారీ ఫాలోయింగ్‌ని ఆస్వాధిస్తోంది. ఈ హిమచల్ బ్యూటీ నిరంతర ఫోటోషూట్లతో అగ్గి రాజేస్తోంది. రుహానీ తాజా ఫోటోషూట్ ఇంటర్నెట్ లో గుబులు రేపుతోంది. ఈ భామ బ్లేజర్‌లో మరోసారి తనలోని బోల్డ్ యాంగిల్‌ని బయటపెట్టింది. భారీతనం నిండిన బ్లేజర్ ధరించిన రుహానీ థై సొగసుల్ని ఎలివేట్ చేసింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ ఇంటర్నెట్‌లో వైరల్ గా షేర్ అవుతోంది. రుహానీ ఈ గెటప్‌లో స్టన్నింగ్ అంటూ అభిమానులు ప్రశంసిస్తున్నారు."వెలుగు నీడల మధ్య కొట్టుకుపోవడం, ఆలోచనలు కవిత్వంగా మారడం..." అంటూ ఈ ఫోటోషూట్‌కి రుహానీ పోయెటిక్ క్యాప్షన్ ఇచ్చింది.కెరీర్ మ్యాటర్‌కి వస్తే... రుహాని తదుపరి మీట్ క్యూట్ అనే సిరీస్‌లో నటించింది.

అలాగే యోడ్లీ ఫిల్మ్స్ నిర్మిస్తున్న 'ఆగ్రా' అనే చిత్రంతో బాలీవుడ్ లోకి అడుగుపెడుతోంది. ఈ సినిమాలో బోల్డ్ పెర్ఫామెన్స్‌కి సంబంధించిన క్లిప్స్ ఇటీవల లీకయ్యాయి. దీనిపై చాలామంది షాక్‌కి గురవ్వడమే గాక ఈ సిరీస్ వివాదాల గురించి చర్చించుకున్నారు. ముఖ్యంగా సాఫ్ట్‌గా కనిపించే రుహానీ ఇలాంటి బోల్డ్ సీన్స్‌లో నటించడం చర్చకు వచ్చింది. రుహానీ ఇటీవల టాలీవుడ్‌కి దూరమైంది. ఇక్కడ సినిమాలేవీ ప్రకటించలేదు.

# చందమామకి చుక్కెదురైందా?

ఒకప్పుడు టాలీవుడ్‌ని ఏలిన భామ చందమామ. సీనియర్ హీరోల నుంచి దాదాపు మెగా కాంపౌండ్‌లో ఉన్న హీరోలందరితోనూ జతకట్టింది. మరి అలాంటి కాజల్ అగర్వాల్‌కి ప్రస్తుతం టైమ్ బాలేదా.. అంటే బాలేదనే చెప్పాలి. అమ్మడికి బ్యాడ్ లక్ ఆచార్య నుంచి మొదలైంది. ఆసినిమాలో మెగాస్టార్ చిరంజీవి కి జోడీగా కొరటాల శివ ఎంపిక చేసాడు. కాజల్ పోర్షన్ షూటింగ్ కూడా చేసారు. కట్ చేస్తే సినిమాలో ఎక్కడా కాజల్ కనిపించలేదు. సినిమా రిలీజ్ అయ్యే వరకూ కాజల్ లేదు అన్న సంగతి ఎవరికీ తెలియదు. ఆచార్య సినిమాకి హీరోయిన్ అవసరం లేదని కొరటాల షూటింగ్ పూర్తయిన తర్వాత భావించడంతో ఎడిటింగ్ లో తీసేసారు. అలాగని కాజల్ కి ఎలాంటి నష్టం చేయలేదు. తనకు చెల్లించాల్సిన పారితోషికం మొత్తం చెల్లించారు. ఆ తర్వాత నాగార్జున హీరోగా నటించిన ఘోస్ట్ లోనూ హీరోయిన్ గా ఎంపికైంది. కానీ చివరి నిమిషంలో ఆసినిమా నుంచి తప్పించారు. అటుపై నటసింహ బాలకృష్ణ హీరోగా నటించిన భగవంత్ కేసరి%-%లో నటించింది. ఇందులో పేరుకే చందమామ తెరపై కనిపిస్తుంది. కథ అంతా నడిపించింది బాలయ్య, శ్రీలీల మాత్రమే. అలా సినిమాలో ఉన్నా? కాజల్‌తో ఎలాంటి ఉపయోగం లేదనిపించాడు అనీల్ రావిపూడి. ఇక మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ గా భావించిన %-%ఇండియన్ -2 విషయం లోనూ ఆచార్య తరహా సన్నివేశమే కనిపించింది. కమల్ హీసన్ కి జోడీగా శంకర్ ఎంపిక చేసారు. షూటింగ్ కూడా చేసారు. కానీ లెంగ్త్ ఎక్కువ అవ్వడం సహా కాజల్ పాత్ర అవసరం లేదని భావించిన శంకర్ చివరి నిమిషంలో తీసేసారు. ఇండియన్ -3 లో ఉంటుందని అప్పట్లోనే వెల్లడించారు. ఇంక ఇండియన్ 3 ఉంటుందా? ఊడుతుందా? అన్నది ఆ పెరుమాళ్లకే తెలియాలి. ప్రస్తుతం కాజల్ కన్నప్పలో పార్వతి పాత్ర పోషిస్తుంది. ఇప్పటికే ఆమె లుక్ కూడా రిలీజ్ చేసారు. మరి ఈసినిమాతోనైనా కాజల్ కి న్యాయం జరుగుతుందేమో చూడాలి. లేదంటే కాజల్ పరిస్థితి ఇక ఇంటికే అన్నట్లు సోషల్ మీడియాలో కామెంట్లు వస్తున్నాయి. కాజల్ సీనియర్ హీరోల పక్కన జోడీగా చాలా బావుంటుంది. మరి ఎందుకని దర్శకులు ఆమెను పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదు.



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**